క్లుప్తంగా

చిలకలపల్లిలో పశువైద్య శిబిరం



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యశాఖ సిబ్బంది

బలిజిపేట: మండలంలోని చిలకలపల్లి గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 250 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి గణేష్ తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో నోటి నుంచి చొంగకారడం, నాలికపై బొబ్బర్లు, అధిక జ్వరం, మేత తీసుకోకపోవడం, పాల ఉత్పత్తి తగ్గిపోవడం, కాలి గిత్తల మధ్య పుళ్లు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. వ్యాధి నివారణలో భాగంగా పశువులకు ముందస్తుగా టీకాలు వేస్తున్నామన్నారు. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీఆర్వో మృతికి సంతాపం

బలిజిపేట: తుమరాడ వీఆర్వోగా పనిచేస్తున్న శ్రీనివాసరావు(49) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఇన్‌చార్జ్ తహసీల్దార్ రత్నకుమారి, రెవెన్యూ సిబ్బంది సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రఫీజాన్, తదితరులు

గరుగుబిల్లి: ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తహసీల్దార్ అజూ రఫీజాన్, ఎంపీడీఓ జి.పైడితల్లి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో 723 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఇప్పటికే వీఆర్‌ఓల ద్వారా ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉదయ 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటర్లు ఎన్నికల కమిషన్ అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని వెంటతీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. ఆర్ఐ ఎం.కృష్ణ, హెచ్‌ఎం పాత్రుడు, వీఆర్‌ఓ శంకర పట్నాయక్ ఉన్నారు.

రెవెన్యూ సర్వీస్ సంఘ సమావేశం



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

పాలకొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం డివిజన్ రెవెన్యూ సర్వీస్ సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షురాలు సావిత్రి, గౌరవ అధ్యక్షులు లిల్లీపుష్పనాథం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి, కోశాధికారులను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పి.సన్యాసిరావు, కోశాధికారిగా గుమ్మలక్ష్మీపురం డీటీ రాజేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ సహాధ్యక్షుడు బి.బుచ్చయ్య మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు.

జీడి సాగులో సస్యరక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఓ అమరేశ్వరి

పాలకొండ రూరల్: ప్రస్తుత సీజన్‌లో జీడి, మామిడి సాగు చేస్తున్న రైతులు సస్యరక్షణలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని ఉద్యానవన శాఖాధికారి తమ్మినేని అమరేశ్వరి అన్నారు. మండలంలోని దోలమడ రైతుభరోసా కేంద్రం పరిధి వంతవాడ కాలనీలో గిరిజన రైతులకు జీడి, మామిడి సాగులో సస్యరక్షణపై బుధవారం అవగాహన కల్పించారు. రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలను వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ సహాయకులు అదీప్‌కుమార్ తదితరులున్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే అలజంగి, టిడ్కో చైర్మన్ జమ్మాన
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పార్వతీపురం టౌన్: మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జోగారావు



సాలూరు: మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ తినిపించుకుంటున్న మహిళలు



సాలూరు: మాట్లాడుతున్న ఆర్‌డీఓ హేమలత



పార్వతీపురం టౌన్: ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్‌కు కేక్ తినిపిస్తున్న మహిళలు



సీతానగరం: మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు ఎస్.జయమణి

పార్వతీపురం టౌన్: మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 4వ వార్డులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు శోభాహైమావతి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరీ, వైస్ చైర్‌పర్సన్ కొండపల్లి రుక్మిణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలోని కొత్తవలసలో ఉన్న టైలరింగ్ శిక్షణ కేంద్రంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. స్థానిక ఆర్‌సీఎం కార్యాలయం ఆవరణంలో జరిగిన వేడుకల్లో రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు మహిళా చట్టాలు, వరకట్నం నిషేధం, మహిళల హక్కులు, లింగ వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి.యజ్ఞనారాయణ, అదనపు జ్యుడీషియల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.రమేష్, న్యాయవాదులు జోగారావు, వెంకటరావు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నోబుల్ వాకర్స్ క్లబ్, తహసీల్దార్ కార్యాలయం, హిందీ కళాశాల, ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందిని సన్మానించారు. కొత్తూరు గిరిజన గ్రామంలో హెడ్‌కానిస్టేబుల్ కృష్ణమూర్తి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

అన్నిరంగాల్లో ముందుండాలి..

సీతానగరం: మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుండాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు ఎస్.జయమణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెదబోగిలిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం కల్పించడంతో ఎస్సీ కమిషన్ సభ్యురాలుగా ఉన్నానని అన్నారు. మహిళల హక్కుల పరిరక్షణకు తనవంతు కృషిచేస్తున్నట్లు చెప్పారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

మహిళల హక్కుల సాధనకు అందరూ సమష్టిగా పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా యూనియన్ ప్రతినిధి జి.జ్యోతి అన్నారు. మండల కేంద్రంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు వెన్నెల రామలక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాలన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా సరిగా అమలు జరగడం లేదన్నారు. చట్టాలను పకడ్బందీగా అమలు చేసినపుడే మహిళలకు రక్షణ ఉంటుందని, గృహ హింసలు తగ్గుతాయని అన్నారు.ఐద్వా సభ్యులు వై.శాంతకుమారి, ఆర్. లక్ష్మి, సీఐటీయూ జిల్లా నాయకులు వి.వెంకటరమణ, మండల రైతు సంఘం నాయకులు ఈశ్వరరావు, బి.అప్పారావు పాల్గొన్నారు.

- **బలిజిపేట:** మండలంలోని పెదపెంకి గ్రామంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో సమాజ సేవకురాలు ఐనముద్దాన రాంబాయమ్మను నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకుడు ఈర్ల సంజీవనాయుడు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జి.శారధ, కె.వరలక్ష్మి, ఇ.కళావతి, కె.విజయ పాల్గొన్నారు.
- **సాలూరు:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మండలంలోని బాగువలస గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. బాగువలసలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పద్మావతి కేక్ కట్ చేసి, మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. అనంతరం మహిళలను సన్మానించారు. డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్‌డీఓ హేమలత మహిళల గొప్పతనం వివరించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు అంతరిక్షంలోకి సైతం వెళ్తున్నారని ప్రశంసించారు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణించడం గొప్పవిషయమన్నారు. ఆర్టీసీ డిపో ఆవరణలో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోను, వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోనూ మహిళలను సన్మానించారు.
- **పాచిపెంట:** మండలంలోని చాపరాయివలస గ్రామంలో లయా సంస్థ ఆధ్వర్యంలో, పనుకువలస గ్రామంలో స్ఫూర్తి మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తుండడం చాలా గొప్పవిషయమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ర్యాలీ చేసి, మహిళా హక్కులపై నినాదాలు చేశారు. స్ఫూర్తి మహిళా మండలి అధ్యక్షురాలు బలగ రాధ, రూరల్ సీఐ ధనుంజయ్, ఈఓపీఆర్‌డీ కుమారి పాల్గొన్నారు.



సీతానగరం: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా నాయకురాలు జి.జ్యోతి



పార్వతీపురం టౌన్: కొత్తూరులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి



పార్వతీపురం టౌన్: ఐసీడీఎస్ పీడీ విజయగౌరిని సత్కరిస్తున్న ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ డి.సౌజన్య



సాలూరు: పనుకువలసలో ర్యాలీ చేస్తున్న మహిళలు



బలిజిపేట: పెద పెంకిలో సామాజిక కార్యకర్తను సన్మానిస్తున్న సంజీవనాయుడు, మహిళలు

సీతంరాజును గెలిపించుకుందాం..



సాలూరు: సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేయాలని కోరుతున్న జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ పద్మావతి




బలిజిపేట: చిలకలపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేస్తున్న ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

బలిజిపేట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్ కోరారు. చిలకలపల్లిలో రంగుముద్రి కళాశాల వద్ద బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ దాసరి కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమాదేవిని ప్రసన్నకుమార్ సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా యువజన అధ్యక్షుడు నరేంద్రనాయుడు, గణపతిరావు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. పదమాయవలసలో జెడ్పీటీసీ రవికుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, ఎం.దుర్గేశ్వరి, సింహాచలం, వాసు పాల్గొన్నారు.

- **సీతానగరం:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ బి.రవణమ్మ కోరారు. చిన్నారాయుడుపేటలో బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి పట్టభద్ర ఓటర్లను కలిసి సుధాకర్‌కు ఓటు వేయాలని కోరారు. జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, పార్టీ మండల నాయకులు బి.శ్రీరాములు, బి.తిరుపతిరావు, నాగరాజు, బి.సత్యనారాయణ, వై.గోపాలనాయుడు పాల్గొన్నారు.
- **సాలూరు:** మండలంలోని బాగువలస, పెదపథం, అన్నంరాజువలస గ్రామాల్లో వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ రెడ్డి పద్మావతి, మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ నాయకులు వంగపండు అప్పలనాయుడు, జర్జాపు ఈశ్వరరావు, సూరిబాబు కలిసి బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులైన ఓటర్ల ఇంటింటికీ వెళ్లి, పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



బలిజిపేట: పదమాయవలసలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సీతానగరం: ఓటరుకు నమూనా బ్యాలెట్ పత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ రవణమ్మ



పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు

పోలింగ్ సజావుగా నిర్వహించాలి

- డీఆర్‌ఓ వెంకటరావు



మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇస్తున్న డీఆర్‌ఓ వెంకటరావు

పార్వతీపురం: శాసనమండలి పట్టభద్రుల ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా మైక్రో అబ్జర్వర్లు(సూక్ష్మ పరిశీలకులు) విధులు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం మైక్రో అబ్జర్వర్లకు తుదివిడత శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పట్టభద్రులు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా, ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. మహిళలు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్ల డైరీలోని నిబంధనలు పాటించాలని, చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా ఇబ్బందులు తలెత్తితే ప్రిసైడింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈనెల 13 తేదీన పోలింగ్ ప్రారంభానికి ముందు పారదర్శకత కోసం ఖాళీ బ్యాలెట్ బాక్స్‌ను ఏజెంట్ సమక్షంలో చూపించి పోలింగ్ ప్రారంభించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే పట్టభద్రులకు 12 రకాల గుర్తింపు కార్డులను ఎన్నికల కమిషన్ అనుమతించిందని, గుర్తింపు కార్డు తప్పనిసరని స్పష్టం చేశారు. అనంతరం మైక్రో అబ్జర్వర్ల సందేహాలను నివృత్తి చేశారు.

రూ.10.35 కోట్ల విలువైన అటవీ ఉత్పత్తుల సేకరణ

- జీసీసీ డివిజనల్ మేనేజర్ మహేంద్ర

పార్వతీపురంటౌన్:

గిరిజన ప్రాంతంలో జీసీసీ ద్వారా అటవీ ఉత్పత్తులు కొనుగోలు వేగవంతం చేస్తున్నట్లు జీసీసీ డివిజనల్ మేనేజర్ మహేంద్ర తెలిపారు. స్థానిక జీసీసీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ద్వారా చింతపండు కొనుగోలు ముమ్మరం చేశామన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం రూ.4.30 కోట్లు కొనుగోలు లక్ష్యాన్ని నిర్దేశించగా.. రూ.10.35 కోట్ల విలువగల ఉత్పత్తులను కొనుగోలు చేశామన్నారు. గ్రేడ్–1 రకం చింతపండు రూ.32.40కు, పిక్క తీసిన చింతపండును రూ.65లకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. మిగిలిన అన్ని రకాల అటవీ ఉత్పత్తుల కొనుగోలుకు



జీసీసీ డివిజనల్ మేనేజర్ మహేంద్ర

నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర ద్వారా జీసీసీ పరిధిలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రైతులు నాణ్యమైన చింతపండు, జీడిపిక్కలు, ఇండుగ పిక్కలు, కరక్కాయ, కొండతామర జిగురు, కొండచీపురు, తేనెలను తీసుకుని వచ్చి గిట్టుబాటు ధరలు పొందాలని కోరారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ అటవీ ఉత్పత్తుల సేకరణ, నిధుల చెల్లింపులో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

సీతానగరం: వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హనుమంతరావు అన్నారు. ప్రభుత్వ నిధులతో పార్వతీపురం మండలంలోని గుడారువలస, సీతానగరం మండలంలోని వెన్నెల బుచ్చింపేట, కోటసీతారాంపురం గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించినట్లు చెప్పారు. ఆయా ట్యాంకులను బుధవారం ఆయన పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతులమీదుగా వాటిని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే కాశీపేట, పెదంకలాం, కొత్తవలస, వెన్నెల బుచ్చింపేట, గుడారువలస తదితర గ్రామాల్లో స్వజలధార పథకం నిధులతో రక్షిత మంచినీటి ట్యాంకులు నిర్మించామన్నారు. జలజీవన్ మిషన్ నిధులతో గ్రామాల్లో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వేసవిలో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదన్నారు.



వెన్నెల బుచ్చింపేట వద్ద నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంక్

లివిరిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

భామిని:

మండలంలోని లివిరి గ్రామంలో వెలసిన గోపీనాథ రాధాకృష్ణులను ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు డోల జగన్మోహనరావు బుధవారం దర్శించుకున్నారు. హోలీ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త, పర్లాకిమిడి మహారాణి కల్యాణి గజపతిని కలిసి సత్కరించారు.



మహారాణి కల్యాణి గజపతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్

150 మందికి కంటి పరీక్షలు

భామిని: మండలంలోని బత్తిలి ఆర్‌సీఎం చర్చి ప్రాంగణంలో బుధవారం భారతీయ మానవ హక్కుల మండలి(బీహెచ్‌ఆర్‌సీ) సమన్వయంతో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్ నిమ్మల భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో రాణిపేట కంటి ఆస్పత్రి వైద్యుడు పి.ఎల్.ఎస్.రాజు 150 మందికి కంటి పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ టింగ శాంతికుమారి, చర్చి ఫాదర్ సనాతన్ మలోబిశాయి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు



తిరువీధి నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

సీతంపేట: సీతంపేటలో అయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం స్వామివారి తిరువీధి నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రకాష్‌రావు, ఉమ, సూర్యనారాయణ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.


పాడిపశువులకు గాలికుంటు నివారణ టీకాలు

గరుగుబిల్లి: రైతులు తమ వద్ద ఉన్న పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖాధికారి ఎస్.సురేష్‌కుమార్ సూచించారు. మండలంలోని ఉల్లిభద్రలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. గాలికుంటు వ్యాధి లక్షణాలు, నియంత్రణ చర్యలపై పాడిరైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వెంకటి, శశికళ తదితరులు పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న డాక్టర్ సురేష్‌కుమార్

అబ్బురపరిచిన నఖచిత్రం



గరుగుబిల్లి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని నాగూరుకు చెందిన నఖచిత్రకారుడు పల్ల పరిశినాయుడు తన చేతిగోళ్లతో(నఖచిత్రం) మదర్ థెరిసా, మహిళ స్వాగతం పలుకుతున్నట్లు గీచిన వర్ణచిత్రాలు ఆకట్టుకున్నాయి. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన పరిశినాయుడు చేతివేళ్లనే కుంచిగా మలిచి ఎన్నో చిత్రాలను వేశాడు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు అందుకుని పలువురి మన్ననలు పొందుతున్నాడు.